2. ఇచ్చుయించెదు వాఁడు యిచటికి - వచ్చి జీవజలంబు రుచిగా = పుచ్చుకొనుగా కనుచుఁ బల్కెను - సచ్చరితుఁడు మనుష్య పుత్రుఁడు ॥ముక్తి॥

3. ఆకసమునందుండి యిటు దిగి - లోకమునకుఁ జీవము నొసఁగునది = ఈ కడనె యున్న దది నేనను - యేసు ప్రభు వాక్కు మధురాన్నము॥ముక్తి॥

4. నేనె మార్గము నేనె సత్యము - నేనె జీవము నావలననే = గాని యెవఁడును తండ్రి యొద్దికి - రానలవిగాదని వచించెను ॥ముక్తి॥

5. జీవజలము నుద్రావుటకు మీ - భావన లనెడి పాత్ర ముంచుచు = చేవఁ గొని పానించుచు నిరత - జీవమును వెలుఁగొంది బ్రతుకను ॥ముక్తి॥

6. ఎక్కడను యిటువంటి ప్రభువును - మక్కువను వేసారి వెతకిన = చిక్కఁబోడిటువచ్చి జూడుడి - గ్రక్కునను జేసట్టు డిప్పుడే ॥ముక్తి॥

## 419 యేసు నా ఆత్మ ప్రియుఁడు

రా - ఆనందభైరవి (చాయ : యేసు నామమే పావనము) తా-అట

యేసూ నా యాత్మ రక్షకుండ - నన్ను - వాసిగా నీ రొమ్మున నుండఁ = జేసియు జల - రాసులను నీవు - తీసివేయుము - మోసములఁ ద్రోసి ॥యేసూ॥

1. జీవబాధ నే దాఁటుదాఁక - నన్ను - నీవె దాఁచము నా రక్షక = రూపునకు నడ్పి - ప్రోవు మో యేసు - దేవ యాత్మను - జీవమును జేర్చు ॥యేసూ॥

2. ప్రాపు లేని నా యాత్మన్ నీవు - నీదు - దాపునకుఁ జేర్చి ప్రోచి కావు =మో పరమాత్ముఁడా - యోపికతోఁ జూచి - యాపదలఁ బాపి - యాదరించుము ॥యేసూ॥

3. నా నమ్మకము నీ యందున్నది - నీలో -నేను గోరు సాయంబున్నది = గాన నేఁ బ్రాపు - లేని నా తలను - బూని రెక్కల - లోన గప్పుము ॥యేసూ॥

4. యేసు నీవే నాకు సర్వము - నీదు - దాస జనుల లేవనెత్తుము = నీ సుబల మిమ్మో - యేసు రోగులకు - వాసిగాఁ జీకు వారలను నడ్పి ॥యేసూ॥



5. నావంటి ఘోరపాపి యేడి - యేసు - నీవంటి పరిశుద్ధుఁ డేడి = కేవలము సత్య - భావముతో నిండి - నీవు కృపగల - దేవుఁడవు స్వామి ॥యేసూ॥

6. నీదు కృపా బాహుళ్యమందు - యేసు నాదు పాపము గప్పుకొందు = సాదరంబగు - నీదు మాటల - మోదమున శుద్ధి - పాదుకొననిమ్ము ॥యేసూ॥

7. నీవు నిత్యజీవపు టూటవు - నాకు - జీవజలంబు నిచ్చి కావు = మీపు నా యెదలోఁ గావఁగ లేచి - జీవపదవికిఁ ద్రోవ దీయుమా ॥యేసూ॥

- మత్తయి సమూయేలు

## 420 క్రీస్తు కరుణయం దాశ్రయించుట

రా - ముఖారి తా-అట

యేసు కరుణ - యిదియే మా శరణు - యేసు కరుణ ॥

1. యేసుని కరుణ - యిదే మాకు శర ణని - యాసతో నమ్మిన - యధముల కెల్ల ॥యేసు॥

2. ఎన్నిక సేయక - యే పాపి నైనను - మన్నించి బ్రోచెడు - మా దేవుఁడైన ॥యేసు॥

3. పశ్చాత్తాపము నొందు - పాపుల నెల్లను - నిశ్చయముగఁ బ్రోవ నిపుణుఁడై యున్న ॥యేసు॥

4. దిక్కు లేకున్నటి - దీన జనాత్ములఁ - జక్కఁగఁ బ్రోచెడు - సదయుఁడైయున్న ॥యేసు॥

-మిక్కిలి సమూయేలు

## 421 యేసు శరణుజొచ్చుట

రా - కేదారగౌళ తా-త్రిపుట

శరణుఁ జొచ్చితి యేసునాథుఁడ - శక్తిహీనతఁ గల్గె నా = దరణ మిమ్మిల నెవ్వఁ బొందితి - దవ్వుసేయక కావవే ॥శరణు॥

1. కరుణఁ జూడుము కన్న తండ్రివి - కల్మషం బెడఁబాపవే = మరణ మొందక మున్ను నన్నిల - మార్పు నొందఁగఁ జేయవే ॥శరణు॥